# సాహితీయాత్ర

వ్యాసాలు * ఇంటర్వ్యూలు

దాసరి అమరేంద్ర





పుట్టింది పశ్చిమ గోదావరి జిల్లా ధర్మాజి గూడెం. పెరిగింది (కృష్ణాజిల్లా) బంటుమిల్లి, విజయవాడ, కాకినాడలలో. సుమారు నలభై ఏళ్లుగా ఉద్యోగరీత్యా ఢిల్లీ దగ్గరి ఘజియా బాద్, బెంగుళూరు, పూణేలలో నివాసం. వృత్తిరీత్యా ఇంజనీరు-మానేజరు. ప్రవృత్తి రీత్యా పాఠకుడు, యాత్రికుడు, నిరంతర అన్వేషి. జీవితంలో పోటీతత్వానికీ, సూపర్ స్పెషలైజేషన్లకూ వ్యతిరేకి. కథలు, కవితలు, యాత్రారచనలు, సాహిత్యవ్యాసాలు, రూప కాలు, రేడియో ప్రసంగాలు, ఇంటర్వ్యూలు, అనువాదాలు చేసిన బహుముఖీనుడు. జీవితమూ సాహిత్యమూ వేరువేరు కావు- అవి పరస్పర ఆధారితాలు అని గాఢంగా నమ్మిన మనిషి. 'నేనెప్పుడూ ఒంటరినిగాను. నాకు నేనే నిరంతరం తోడు,' అనే దాసరి అమరేంద్రకు మనుషులన్నా ప్రపంచమన్నా జీవితమన్నా శ్రుతిమించిన నమ్మకం.

# సాహితీయాత్ర

వ్యాసాలు - ఇంటర్వ్యూలు

దాసరి అమరేంద్ర



# SAHITEEYAATRA

*Literary Essays and Interviews*


**Dasari Amarendra**
A-301, Shivam Apts., Plot 14,
Sector-12, Dwaraka, Delhi-110 078
Cell: 98189 82614
email: damarendra53@gmail.com



***Released on***
**14th March 2013**

***Copies available at***
**Visalandhra Book House**
Bank Street, Hyd. and its Branches in A.P.,
**Navodaya Book House,** Kachiguda, Hyd.,
**Navodaya Publishers,** Eluru Road, Vijayawada
**Disa Pusthaka Kendram,** Chikkadpally, Hyd.,
**Telugu Book Shop,** Kachiguda, Hyd.,
**Prabhava,** Pogathota, Nellore

e book: **www.kinige.com.**

Composed & Designed
**Akshara Creators**
Hyderguda, Hyderabad - 500 029.
Ph.:23244088

Printed at
**Charita Impressions**
Azamabad Industrial Area,
Hyderabad. Ph.: 27678411.

₹ **80**

# ఈ సాహితీయాత్రలో...


సాహిత్యం-దార్శనికత శ్రీపతి ... 8

**సాహితీవ్యాసాలు**

1. జీవితానికి కొత్త భాష్యాలు ... 15
2. ఆలోచన రేకెత్తించే వీరలక్ష్మి కథలు ... 19
3. విలక్షణ కథకుడు అల్లం శేషగిరిరావు ... 23
4. విశ్లేషణలోనే తేడా... విషాదం ఒక్కటే ... 27
5. మట్టివాసన నిండిన రేగడి విత్తులు ... 33
6. రేపటి కథ ... 37
7. ఎ సూటబుల్ బాయ్ అను వరుడు కావలెను ... 41
8. బతుకు పుస్తకం ... 45
9. అతి చక్కని కథానువాదం ... 49
10. బతుకు తునకలు ... 53
11. తెలుగుకథ ముందడుగు ... 57
12. విస్మరించలేని కథలు ... 61
13. నాగావళి కథలు ... 63
14. బ్రతకనేర్వనివాడు - కథా నేపథ్యం ... 67
15. అహల్య - ఓ పరిశీలన ... 71
16. ఇండియన్ లిటరేచర్ - తెలుగు రచనల ప్రత్యేక సంచిక ... 75
17. అలరాస పుట్టిళ్లు - ఓ పరిచయం ... 79
18. జీవితానుభవాలే బలివాడ నవలలు ... 83
19. అంతరంగాలకు అద్దం పట్టిన కథలు ... 87
20. సాహితీసంబరం ... 91
21. ఋతుపవనాలు ... 97
23. శ్రీపతికి ఉత్తరం ... 99
24. సాహితీయాత్ర ... 105

**ఇంటర్వ్యూలు**

1. కాళీపట్నం రామారావు ... 115
2. ఖుష్వంత్‌సింగ్ ... 121
3. కె. సచ్చిదానందన్ ... 129
4. పెంగ్విన్ రంగారావు ... 135
5. జె. లక్ష్మీరెడ్డి ... 141
6. కృత్తివెంటి శ్రీనివాసరావు ... 147
7. సంభాషణం ... 153

# సాహిత్యం - దార్శనికత

## శ్రీపతి

దార్శనికుడయిన రచయిత సాహిత్యం పాఠకునిపై చూపే ప్రభావం బహుముఖంగా ఉంటుంది. పాఠకుడు ఉత్తేజం పొంది ఆత్మ వికాసంతో ప్రపంచాన్ని మానవీయమైన హృదయంతో చూసి జీవితాన్ని ప్రేమమయం చేసుకుంటాడు. మన మహా రచయితలు, కవుల ప్రభావం అదే. అలాంటి రచయిత సాహిత్యం పట్ల ఆరాధనా భావానికి అంకితమై జీవిస్తాడు. జాతికి మార్గదర్శకుడయిన వైతాళికుడు అతడే.

కథ, నవల, కవిత, వ్యాసం, ఆత్మకథ, నాటకం... ఏ ప్రక్రియను అతను తాకినా అది హృదయాంతరాళాలలో మధుర సంగీతమై అంత ర్వాహినిగా మేలు కొలుపులు గానం చేస్తుంది. ఆకులందున అణగిమణగి కవిత కోకిల పలుకుతుంది.

ఇదంతా రచయిత దార్శనికత మహత్యం!

ఈ నేపథ్యం కారణంగానే నానృషిః కురుతే కావ్యం అయింది.

దాసరి అమరేంద్ర సాహిత్యంలో పాఠకుని హృదయానికి హత్తుకునేది ఈ సాహితీ సౌందర్యమే. సాహిత్యం జీవితం మీద, సమాజం మీద ఒక స్ఫూర్తినిచ్చి నడిపిస్తుంది.

దేశ రాజధాని మహానగరం న్యూఢిల్లీలో అమరేంద్ర ఉద్యోగపరంగా నివాసం ఉన్న కారణంగా వివిధ దేశభాషలలో, సమకాలీన సాహితీ పోకడ లను, ప్రయోగాలను శ్రద్ధగా పరిశీలిస్తున్నవాడు. తన మాతృభాషలోని సాహిత్య ప్రమాణాలతో, తులనాత్మక పరిశీలనతో, అవగాహనతో, సాహితీ సౌరభాలను పరిచయాలు చేస్తున్నవాడు. ఇదంతా అమరేంద్ర సృజనాత్మక సంపన్న వైభవమే.

తల్లి నంబూరి పరిపూర్ణ, అక్క దాసరి శిరీషలు రచయిత్రులు కావడం అమరేంద్ర జీవితంలో ఒక గొప్ప వరం. దాంతో అమరేంద్ర కథకుడు, కవి, వ్యాసకర్త, సమీక్షకుడు, అనువాదకుడు, సాహితీ కార్యకర్తగా వివిధ భూమికలను శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తుండటం మనం గమనిస్తాం. సొంత లాభం కొంత మానుకు పొరుగువానికి తోడుపడటం అతడి నిజజీవితంలో ఆచరణసాధ్యమయింది.

ఉద్యోగరీత్యా బదిలీల కారణంగా ముంబయి, బెంగుళూరు, పుణె నగరాలలోనివాసం ఉన్న కారణంగా అక్కడ స్థానిక భాషలయిన మరాఠీ, కన్నడ భాషలలోని సాహితీవేత్తతో బాంధవ్యం ఏర్పరచుకుని, వారి ప్రతిభావిశేషాలతో ప్రభావితుడై- వారిని తెలుగు సాహిత్యానికి పరిచయం చేయడం- ఇది అందరికీ సాధ్యం కాదు. సాహితీ కార్యకర్తగా ఆ బాధ్యతలను తన భుజాన వేసుకోవడం- అమరేంద్రలో మనకు కనిపిస్తుంది.

ఢిల్లీ తెలుగు సాహితి 1960 దశకంలో దామోదరం సంజీవయ్య, పురాణం సుబ్రహ్మణ్యశాస్త్రి, అబ్బూరి వరదరాజేశ్వరరావు, వాకాటి పాండురంగారావుల నేతృత్వంలో ప్రారంభమై ఉజ్వలంగా కొనసాగుతూనే ఉంది. ఆ 'తెలుగుసాహితి'- ఢిల్లీ నగరానికి వచ్చిన ప్రసిద్ధులయిన రచయితలతో ఇష్టాగోష్ఠి కార్యక్రమాలు, అకాడెమి అవార్డ్ గ్రహీతల అభినందన కార్యక్రమాలు... ఒకప్పుడున్నంత ఉత్సాహం తో కాకపోయినా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి అంటున్నారు అమరేంద్ర.

v v v

ఈ వ్యాసాలలో సాహితీవేత్తల పరిచయాలలో కురువృద్ధుడు కుష్వంత్ సింగ్ ముఖ్యుడు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖుడయిన కుష్వంత్ సింగ్ రచయిత, పత్రికా సంపాదకుడు, చరిత్రకారుడు, అను వాదకుడు. ఇప్పుడు తొంబయి ఎనిమిదేళ్ల వయసులో ఇంకా రచన సాగిస్తున్నవాడు. రాష్ట్రపతులూ, ప్రధానమంత్రులు సైతం అభిమానించిన మహోన్నత వ్యక్తి. అట్లాంటి కుష్వంత్ సింగ్‌ని ఇంటర్వ్యూ చెయ్యాలంటే సీనియర్ జర్నలిస్టులకు సైతం ధైర్యం చాలదు. మరి అమరేంద్ర కుష్వంత్ సింగ్‌తో ఇంటర్వ్యూ సాధించాడు. అందుకు ముఖ్యంగా కుష్వంత్ సింగ్ సాహిత్యంతో సన్నిహిత సంబంధం ఉండాలి. పిచ్చిపిచ్చి ప్రశ్నలు వేస్తే నిష్కర్షగా, 'ప్లీజ్ స్టాపిట్' అని బైటికి దారి చూపించే ప్రమాదం ఉంది. ఆ ఇంటర్వ్యూ అమరేంద్ర ఆత్మస్థైర్యానికి ఒక దృష్టాంతం. దశాబ్దాలు ఒక రచయితను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తేనే తప్ప అర్థవంతమైన ఇష్టాగోష్ఠి

జరగదు. అది కూడా ఇంగ్లీషులో. ఇట్లాంటి పరిచయాలు 2013లో కూడా మనకు కనిపించవు.

ఇట్లాంటిదే మరో ఇంటర్వ్యూ... ప్రముఖ మలయాళ కవి, ఇండియన్ లిటరేచర్ పూర్వ సంపాదకుడు సచ్చిదానందన్!

'ఒకప్పుడు నక్సలైట్ కవిగా పేరొందిన మీరు ఇటీవల ఆధ్యాత్మికత గురించి రాస్తున్నారు. వైరుధ్యం లేదా?' అని అడిగినప్పుడు, 'లేదు. నా ఆధ్యాత్మికత మత రహితం. సైద్ధాంతికంగా భౌతికవాదిగానే ఉంటూనే మన అస్థిత్వంలోని ఆధ్యాత్మిక గుణాన్ని గ్రహించే వీలు ఉంది. దోస్తవిస్కీ, లోర్కా, టాగోర్ వంటివాళ్లు తమ ఆధ్యా త్మికత సాయంతో, మనిషికీ సమాజానికీ మధ్య సున్నిత సంబంధాలను ఆవిష్కరించ గలిగారు,' అంటారు సచ్చిదానందన్.

వాడ్రేవు పాండురంగారావు ప్రముఖ ఇండో-ఆంగ్లియన్ రచయిత. ఇప్పుడు వారిని పెంగ్విన్ రంగారావు అంటేనే గుర్తుపడ్తారు. ప్రపంచ ప్రసిద్ధ ప్రచురణ సంస్థ పెంగ్విన్- వారి నవలలు Fowl Filcher (1987), The Drunk Tantra (1999), The India Idle and Other Stories (1989), వారి తెలుగు కథల అనువాద గ్రంథం (The Classic Telugu Stories) అచ్చు వేసింది. అయితే పెంగ్విన్ రంగారావుగారి సాహిత్యం గురించి తెలుగువాళ్లకు తెలిసింది నామమాత్రమే. 'The River is Three Quarters Full' వారి మరొక గొప్ప నవల.

తెలుగు కథల ఆంగ్లానువాదంలో తనకు ఎదురయిన ఇబ్బందులు గురించి అమరేంద్రతో మాటాడుతూ, 'నుడికారం, యాస, కొన్ని కొన్ని ఆచారాలు, సంప్ర దాయాలు, అనువాద సాధ్యం కావు,' అన్నారు రంగారావు. ఆ కారణంగానే మల్లాది రామకృష్ణశాస్త్రి కథ అనువాదం చేయలేకపోయానన్నారు ఆయన.

'మీకు ప్రపంచ సాహిత్యంతో పరిచయం ఉంది కదా. దానితో పోలిస్తే మన తెలుగు కథలు ఎలా ఉంటాయి?' అన్న ప్రశ్నకు రంగారావు సమాధానం చూడండి. 'నా వరకు నాకు నేను చేసిన అన్ని కథలు నాకు బాగా నచ్చాయి. వరల్డ్ క్లాస్ అనిపించాయి. అసలలా అన్పించకపోతే వాటి ట్రాన్స్‌లేషన్‌కి నేను కూర్చునేవాడినే కాదు," అన్నారు.

న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ నిర్వహించిన ప్రపంచ కథల పోటీలో పాలగుమ్మి పద్మరాజు 'గాలివాన' ద్వితీయ బహుమతి పొందిన విషయం ఇక్కడ మనం గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. ఆ కథని మొదట ఆంగ్లంలోనే రాశారు పద్మరాజు. బహుమతిప్రకటన, ఆంగ్లంలో ముద్రణ తర్వాత దాన్ని తెలుగులోకి అను వదించి ఆంధ్ర సచిత్రవారపత్రికలో ప్రచురించారు.

పెంగ్విన్ రంగారావు వంటి అనువాదకులు ఇంకా పెద్ద సంఖ్యలో ఈ అనువాద కర్తవ్యాన్ని చేపడితే తెలుగుకథకు ప్రపంచ గుర్తింపు వస్తుంది. తానా, ఆటా, నాటా వంటి సంస్థలూ, వంగూరి చిట్టెన్‌రాజు, మురళీ చందూరి, జంపాల చౌదరి వంటి సాహితీవేత్తలు కూడా ఈ మహత్తర బాధ్యతలను చేపట్టడం ముదావహం.

v v v

మధురాంతకం రాజారాంకి అప్పాజోశ్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ సత్కారం గురించి రాసిన అమరేంద్ర వ్యాసం ఒక కథలాగా సాగింది.

సమయం : జనవరి 14, 1996

స్థలం : విజయవాడ

వేదిక : తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం

అధ్యక్షులు : బలివాడ కాంతారావు

ముఖ్య అతిథి : మునిపల్లె రాజు

ఈ శతాబ్దంలో తెలుగు కథారచయితకు ఇంతటి ఘన సన్మానం జరగలేదు కదా అన్న ఆనందం అక్కడ ఆ సభాప్రాంగణంలో వెల్లి విరిసింది.

ఈ సన్మాన సభ... పెంగ్విన్ రంగారావు, దుగ్గిరాల సుబ్బారావు (ఎడిటర్ ఇండియన్ లిటరేచర్), భమిడిపాటి జగన్నాథరావు, వాకాటి పాండు రంగారావు, వేదగిరి రాంబాబు, మంజుశ్రీ, అల్లం శేషగిరిరావు, ఆర్.ఎస్. గణేశ్వరరావు వంటి హేమాహేమీలయిన అతిరథ మహారథులయిన రచయితల సమక్షంలో జరిగింది.

(శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రికి, వారి 65వ జన్మదినం నాడు 25.4.1955న విశాఖ పట్నంలో జరిగిన కనకాభిషేకం ఈ సందర్భంగా మనం గుర్తుంచుకోవాలి. తెలుగు సాహిత్యంలో జరిగిన ఏకైక స్వర్ణోత్సవం అది! ఆ మహోత్సవం విశాఖ పౌరుల పక్షాన కవితాసమితి అధ్యక్షులు పురిపండా అప్పలస్వామి పూనికతో జరిగింది. ఆనాటి పార్లమెంట్ సభ్యులు తెన్నేటి విశ్వనాథం పంతులు స్వయంగా ఈ కనకాభిషేకం చేశారు. శాసనసభ్యులు అంకితం వెంకట భానోజీరావు ఈ సన్మాన సంఘాధ్యక్షులు.)

v v v

'కారాతో ముఖాముఖి'లో తెలుగు కథను 'సీమ కథ', 'తెలంగాణ కథ', 'కళింగ కథ' అని వేరువేరుగా విడదీయడం సమంజసమేనా?' అని అమరేంద్ర అడిగినప్పుడు 'తెలుగుదేశం చాలా విశాలమైనది. నైసర్గికంగా, సామాజికంగా, తెలుగుదేశపు వివిధ ప్రాంతాల మధ్య- సామాన్యత ఎంత ఉందో వైవిధ్యం అంతకన్నా ఎక్కువగా ఉంది. ఈ వైవిధ్యం సహజంగానే

ఆయా ప్రాంతాల నుంచి వస్తోన్న సాహిత్యంలోనూ ఉంటుంది. ఆ ప్రాంతీయ జీవనచిత్రణ అనివార్యం' అంటారు కారా మాష్టారు. అట్లాగే 'స్త్రీవాద, దళితవాద సాహితీ ఉద్యమాలు సహజ పరిణామాలే... కొన్నికొన్ని పరి మితులూ, అశాస్త్రీయ ధోరణులూ ఉన్నా, కాలం గడిచినకొద్దీ లక్ష్యాలు స్పష్టమైన కొద్దీ, అవి తొలగిపోతాయి. మన స్త్రీవాదం ఈనాడు మధ్యతరగతికే పరిమితం అవు తోంది. దిగువ వర్గపు స్త్రీల సమస్యలను స్పృశించడం లేదు. అలాగే చారిత్రక పరిణా మాలను విస్మరించి పాతనంతటిని తెగనాడటం కూడా సమంజసం కాదు. ఏదేమైనా ఈనాడు స్త్రీవాద కథ కళారూపం దాలుస్తోంది,' అని స్పష్టం చేశారు కారా మాష్టారు.

'విస్మృత కథ' (సంపాదకులు: పాపినేని శివశంకర్, వల్లూరి శివప్రసాద్, పెనుగొండ లక్ష్మీనారాయణ) సమీక్షలో, 'ఏదన్నా మంచి కథాసంకలనాన్ని చదివి నప్పుడు ఒకటీ రెండు కథలు మన మీద బలమైన ముద్ర వేస్తాయి. మరో రెండు మూడు కథలను మనం ప్రయత్నించి గుర్తు పెట్టుకొంటాం. మిగిలిన కథలు మనసులో నిలవవు. ఒకే సంకలనంలోని అన్నికథలు మంచివే అవడమూ, సాదాసీదా కథలు వెదికినా దొరకకపోవడమూ అరుదైన అనుభవం 'విస్మృత కథ' మనకా అనుభవం కలిగిస్తుంది,' అంటారు అమరేంద్ర.

1930-1980 మధ్యకాలంలో ప్రచురితమైన కథల నుంచి ఎంపిక చేసిన 30 మంది కథకుల కథల్లో టేకుమళ్ల కామేశ్వరరావు, బందా కనకలింగేశ్వరరావు, కొనకళ్ల వెంకటరత్నం వంటి వారి కథలున్నాయి. 1948లో అచ్చయిన 'విజయ' రాసిన 'గొల్ల రామవ్వ' ఒక పోరాటకథ! నిజాం పాలనలో రజాకార్ల మత దురహంకార హత్యల్లో జాతి రోదిస్తున్న ఘట్టం. ఇంతకీ ఈ కథ రాసిన 'విజయ' మన ప్రియతమ పూర్వ ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు!

ఘండికోట బ్రహ్మాజీరావు 'మయూరాక్షి,' డా॥ కె. కేశవరెడ్డి 'అతడు అడవిని జయించాడు', 'చివరి గుడిసె', 'మూగవాని పిల్లనగ్రోవి', 'తానా' బహుమతి పొందిన చంద్రలత నవల 'రేగడి విత్తులు', 'నాగావళి కథలు' ఈ పరిచయాలన్నీ ఒకానొక సామాజిక లక్ష్యంతో ఉన్నత సాహిత్య ప్రమాణాలతో, ధర్మం శరణం గచ్ఛామి ధ్యేయం తో సాగాయి. ఇట్లాంటి సాహితీవ్యాసాలు అటు పాఠకులకు, ఇటు రచయితలకు పరస్పరం దోహదపడతాయి. సాహిత్య విశ్వరూపాన్ని ఆవిష్కరిస్తాయి.

*9 మార్చి 2013, హైదరాబాద్*



# సాహితీవ్యాసాలు

రేపటి 'తెలుగుకథ' మన నీతి నియమాలనూ, విలువలనూ, సంబంధ బాంధవ్యాలనూ ప్రశ్నిస్తుంది. సామాజిక చట్రాల్ని ఛేదిస్తుంది. మడిగట్టుకొన్న ధోరణులను హేళన చేస్తుంది. యువ తరం మీద పెద్దతరం వారి పెత్తనాన్ని తిరస్కరిస్తుంది. బలహీనుల మీద బలవంతుల ఆధిపత్యాన్ని ప్రతిఘటిస్తుంది. అనవసరపు సంకోచాలనూ, భేషజాలనూ, కాపట్యాలనూ అధిగమిస్తుంది.

# జీవితానికి కొత్త భాష్యాలు

రచయితలు సామాన్యంగా రెండు రకాలుగా రాస్తూ ఉంటారు. తమ వ్యక్తిగత అనుభవాలలోంచి పాత్రలనూ, కథావస్తువునూ గ్రహించి వాటిని సార్వజనీనం చేసి పది మందికీ చెప్పడం ఒక పద్ధతి. ఈ పద్ధతిలో రచయిత తన రచనలో తాదాత్మ్యం చెందడం అవలీలగా జరిగిపోతుంది. రససృష్టికి మంచి అవకాశామున్న రీతి ఇది.

అవతలివాళ్ళ అనుభవాలను వినీ గ్రహించీ ఆ అనుభవాల నేపథ్యంలో కథలను కల్పించి చెప్పడం రెండవ పద్ధతి. దీనికి ఎంతో భావనాలబలం, పరిశీలనాశక్తీ అవసరం. లేకపోతే ఆ రచనలో గాఢత లోపించి రససృష్టి జరగదు.

అవతలివాళ్ళ అనుభవాలను తన సొంత అనుభవాలుగా మార్చుకొని వాటితో ఏకమై వాటిని తన గుండెల్లో పలికించడమన్నది ఎంతో కష్టమైన మూడవ పద్ధతి. అందు లోనూ ఆ అవతలివాళ్ళు తన తరగతికి చెందనివాళ్ళూ, విభిన్న వర్గాలకూ వృత్తులకూ చెందిన వాళ్ళూ అయినపుడు; వాళ్ళ జీవితాలనూ, అలవాట్లనూ, ఆలోచనలనూ, రాగద్వేషాలనూ తన హృదయగతం చేసుకొని వాటికి అక్షరరూపం ఇవ్వడం ఎంతో ప్రతిభావంతులకు మాత్రమే సాధ్యం. అలాంటి అరుదైన మనిషి డాక్టర్ కేశవరెడ్డి.

ఈ పుస్తకంలోని 'చివరి గుడిసె' అన్న 70 పేజీల నవలిక 1993లో ఒక మాస పత్రికలో వచ్చింది. 'మూగవాని పిల్లనగ్రోవి' అన్న మరో 60 పేజీల నవలిక 1995లో ఒక వార పత్రికలో వచ్చింది. ఇప్పుడీ రెండింటినీ కలిపి ఒకే పుస్తకంగా తీసుకువచ్చారు 'రీతిక'వారు.

'చివరి గుడిసె'లో యానాది మన్నుగాడు ప్రధాన పాత్ర. కథాకాలం ఈ శతాబ్ది నాలుగో దశకం. భార్యలేని ఆ మన్నుగాడికో బుర్రతక్కువ కొడుకు- చిన్నోడు. రాజీ అన్న కుక్క. ఓనాటి ఉదయాన వాళ్ళు ఉడతల వేటకు వెళ్ళగా అక్కడ ఓ అరవ బైరాగి కలుస్తాడు. జబ్బ పుష్టి ఉన్న చిన్నోడిని 'కాట్పాడి- పీలేరు' రోడ్డు పనిలో పెట్ట మని సలహా ఇస్తాడు. రోడ్డు పనికి చిన్నోడు ఎంపిక అవుతాడు. ఏడాదిపాటు సాగే ఆ పనివల్ల వచ్చే సొమ్ముతో పొలం కొనుక్కొని చిన్నోడికి పెళ్ళి చేసి జీవితంలో మంచి మార్పు తెచ్చుకోవాలని మన్నుగాడు కలలుకంటాడు. ఆ కలల నేపథ్యంలో- తమ యానాది కుటుంబాలకు పాతిక సంవత్సరాల క్రితం ఓ తెల్ల కలెక్టరుదొర పొలాలు ఇచ్చి ఇళ్లు కట్టించిన వైనం, ఆ ఇరవై కుటుంబాల నలభై ఎకరాలనూ ఆ ఊరి మణియం 'యానాదులు దొంగలు' అన్న గజెట్ అయిన ప్రతీతి సాయంతో ఆక్ర మించుకోవడం, పందొమ్మిది కుటుంబాల వాళ్లు గుడిసెలు విడిచి అడవుల్లోకి వెళ్ళడం తాను మాత్రం రోగిష్ఠి భార్యా, చిన్న పిల్లాడికోసం చివరి గుడిసెలో మిగిలిపోవడం- మన్నుగాడు బైరాగికి వివరిస్తాడు. తన పొలంలో ఎలుకల బెడద నివారణ కోసం మన్నుగాడిని నియమిస్తాడు ఓ రాత్రి మణియం. ఈలోగా మణియంగారి పొలం లో దొంగతనం జరగగా, అప్పటిదాకా అక్కడ ఎలుకలు పట్టిన మన్నుగాడే దొంగ అని అనుమానించి మణియం వాడిని ప్రాణాలు కడతేరేలా కొడతాడు. రక్తం మరిగిన బైరాగి రాజీని ఉసిగొలిపి మణియం పీక కొరికిస్తాడు. ఆ రక్తాన్ని చూపిన చిన్నోడు ఉరి పోసుకుంటాడు. ఆ మాట విన్న మన్నుగాడి కొనప్రాణాలు గాల్లో కలిసిపోతాయి. మన్నుగాడి చివరి గుడిసె శిథిలమౌతుంది. ఆ గుడిసె మొండిగోడల మధ్య ఉమ్మె త్తలూ, జిల్లేళ్లూ నవనవలాడుతూ పెరుగుతాయి.

v v v

ఒక్కరోజు వ్యవధిలో జరిగే బీభత్సరస ప్రధాన జీవిత నాటకం ఈ 'చివరి గుడిసె.' ఫ్యూడల్ వ్యవస్థలో జీవిస్తున్న 'మాట్లాడే జంతువులు' లాంటి యానాదుల జీవితచిత్రణ ఈ నవలిక. భూస్వామ్య సమాజంలోని అణచివేతనూ, అమానుషత్వాన్ని 'ఆహార సేకరణ' దశలోనే ఉన్న యానాదుల జీవిత దృక్కోణంలోంచి వివరించినదీ నవల. జీవితం గురించీ, జీవితాలను నడిపే శక్తుల గురించీ - పుస్తకాల ద్వారా గాక అనుభవం ద్వారానూ పరిశీలన ద్వారానూ, ఎంతో అవగాహన పొందిన వ్యక్తిలా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1652**

* * *